క్లుప్తంగా

కూర్మావతారంలో జగన్నాథుడు



కూర్మావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

మునగపాక : మునగపాక, నాగులాపల్లి గ్రామాల్లో సోమవారం సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామి కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో జగన్నాథున్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఉమ్మలాడ పంచాయతీ కార్యదర్శిగా నాగేశ్వరరావు

మునగపాక : ఉమ్మలాడ పంచాయతీ కార్యదర్శిగా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఇంతవరకు ఉమ్మలాడ కార్యదర్శిగా సేవలందించిన నరసింగరావును నాగులాపల్లికి బదిలీ చేశారు. నాగులాపల్లి-2 కార్యదర్శిగా పని చేస్తున్న నాగేశ్వరరావుకు ఉమ్మలాడ పంచాయతీకి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీవో మన్మథరావు ఉత్తర్వులు అందజేశారు.

అరబుపాలెంలో దోమల మందు పిచికారీ



అరబుపాలెంలో దోమల మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

మునగపాక : అరబుపాలెంలో దోమల మందు పిచికారీ పనులు సోమవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామంలో డయేరియా సోకకుండా ఉండేందుకు అవసరమయ్యే చర్యలను సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు చేపట్టారు. దీనిలో భాగంగా ప్రజలు డయేరియా బారిన పడకుండా ఉండేందుకు దోమల మందును పిచికారీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమణ,వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

అప్రమత్తతతో డెంగ్యూ నివారణ



ఎస్.రాయవరం ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారి శక్తిప్రియ

ఎస్.రాయవరం : దోమల సమస్య డెంగ్యూ వ్యాధి సోకి ఇబ్బందులకు గురి అవుతారని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి శక్తిప్రియ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో వైద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లలో ఖాళీ పాత్రల్లో నిల్వ ఉన్న నీటిలో పెరిగిన దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, ఇళ్లలో తాగిన కొబ్బరి బొండాలు, ఇంటి బయట రుబ్బురోళ్లు, ప్లాస్టిక్ ఖాళీ పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ వ్యాపిస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఆకట్టుకున్న కోలాటం



కోలాటం ఆడుతున్న కళాకారులు

మునగపాక : మునగపాకలో జగన్నాథస్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. మునగపాక బైపాస్ రోడ్డు పక్కనే ఉన్న ఆలయం ఆవరణలో మునగపాకకు చెందిన అన్నమయ్య స్వర తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ అలరించింది. పలు గీతాలకు కళాకారులు నృత్యాలు ప్రదర్శించారు.

రాజన్నా నీ స్మృతులు పదిలం..



కోటవురట్ల : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు తదితరులు



కోటవురట్ల: ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



కోటవురట్ల: రామన్నపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న యువకులు



కోటవురట్ల: కె.వెంకటాపురంలో మహానేత విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఎస్.రాయవరం : వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న కంబాల జోగులు



యలమంచిలి : వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అచ్యుతాపురం: నరేంద్రపురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



ఎస్.రాయవరం : గుడివాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటవురట్ల : వాడవాడలా మహానేత వైఎస్సార్ జయంతిని వేడుకలా జరిపారు. రాజన్నా నీ స్మృతులు మా హృదయాల్లో ఎన్నటికీ పదిలమేనంటూ నాయకులు, అభిమానులు ఘన నివాళి అర్పించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని సోమవారం వైభవంగా జరిపారు. ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహానేత విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్. సీతారామరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచులు అనిల్‌కుమార్, కన్నంరెడ్డి వరహాలబాబు, కోసూరు అప్పారావు, గోపాలకృష్ణ, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, వంగలపూడి రాంబాబు, కోఆప్షన్ మెంబర్ ఖుదా భాషా, పార్టీ నాయకులు అయ్యపురెడ్డి రాజులనాయుడు, అయ్యపురెడ్డి బాబ్జీ, బాలేపల్లి సత్యనారాయణ, కొరుప్రోలు రమణ, రుత్తల గోవిందు, త్రినాద్, చీకట్ల వెంకట్, టి.నారాయణరావు, చిన్న, టి.బాబూరావు, ఎస్.కృష్ణారావు, ఎల్.బాబులు, పైల నాని, శానాపతి రామునాయుడు పాల్గొన్నారు. కె.వెంకటాపురంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైల రమేష్, ఎంపీటీసీ కాళ్ల రత్నం, మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, సత్యనారాయణమూర్తి, నీలిగుంటలో సర్పంచ్ వరహాలబాబు, పార్టీ నాయకుడు సాయి, రామన్నపాలెంలో కె.గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

పాయకరావుపేట : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాజాం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంబాల జోగులు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, జయంతి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెదపాటి అమ్మాజీ, ఎంపీపీ ఐసరపు పార్వతీ తాతారావు, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పట్టణ అధ్యక్షులు మహేష్, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, సర్పంచ్‌లు పన్నీరు బాబ్జి, కోటేశ్వరరావు, పడాల దివాణం, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాస్, పిర్ల వెంకటరమణ, మేడిశెట్టి రామగోవిందు, పీఏసీఎస్ మాజీ చైర్మన్‌లు దేవవరపు రాజేష్ ఖన్నా, కె.కె.ఆర్.ఎస్ లత, పట్టణ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు కాధా రామకృష్ణ, బీసీ సెల్ కార్యదర్శి వై.అన్నవరం పాల్గొన్నారు. సత్యవరం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి, జయంతి కేక్‌ను కట్ చేశారు. సర్పంచ్ సకిలేటి రాము, మాజీ సర్పంచ్ తమ్మిర్సి రంగారావు పాల్గొన్నారు. ఆటర్లకోటలో గ్రామశాఖ నాయకులు తూము రాజాబాబు, రమణ, కుమారపురంలో నీలాపు బాలకృష్ణారెడ్డి, రాజగోపాలపురంలో గుజ్జు గోవిందరెడ్డి కేక్ కట్ చేశారు. వెంకటనగరంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాస్, కేశవరంలో సర్పంచ్ మేడిశెట్టి రామగోవిందు, మంగవరం లో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజేష్ ఖన్నా, పాల్తేరులో పార్టీ జిల్లా కార్యదర్శి దేవవరపు వేంకటేశ్వరరావు, పెదరాంభద్రపురంలో ఎంపీటీసీ గారా చక్రవర్తి, సర్పంచ్ సత్యనారాయణ, శ్రీరాంపురంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తిరుమలరాజు, నరసింహారావు, ఎంపీటీసీ రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడపాటి గోవిందు తదితరులు వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.

కారణ జన్ముడు వైఎస్సార్

నక్కపల్లి : ప్రజల కోసమే పుట్టి, ప్రజల కోసమే జీవించి, ప్రజల కోసమే మరణించిన దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కారణ జన్ముడని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మలు పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు సోమవారం నక్కపల్లిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఉన్న మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు మణిరాజు, పాపారావు, సర్పంచ్‌లు తళ్ల భార్గవ్, కర్రి రాజబాబు, కొండలరావు, సురేష్ వర్మ, సాదిరెడ్డి శ్రీను, వెదుళ్ల రమణ, పి.రాజేష్, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు, నిట్ల గోవిందు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూరాకాసుల గోవిందు, అనుబంధ విభాగం నాయకులు నల్లల రామకృష్ణ, సీనియర్ నాయకులు ముద్దా శ్రీను, వేగేశ్న చంటి, కె.హరిబాబు, ఎల్లేటి సత్తిబాబు, మహిళా నాయకులు నారపురెడ్డి కుమారి, కరణం ఈశ్వరరావు, పోతంశెట్టి బాబ్జి పాల్గొన్నారు. సారిపల్లిపాలెం వద్ద మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ చంద్రరావు, సర్పంచ్ అల్లు రమణ, గొర్ల బాబూరావు, నర్సింహమూర్తి పాల్గొన్నారు.

పేద ప్రజల ఆశాజ్యోతి

యలమంచిలి : పేద ప్రజలకు సంక్షేమ పథకాలందించి పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయిన మహానేత వై.ఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ అన్నారు. మహానేత రాజశేఖర రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం యలమంచిలిలో స్టేషన్‌రోడ్డు వద్ద ఉన్న వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలసి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం యలమంచిలి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని కార్యాలయంలో సుకుమారవర్మ, ఎంపీపీ గోవింద్ కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో యలమంచిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రయ్యదొర, యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్త, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్ : పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ సారథిగా పేరుపొందిన మహానేత రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వక్తలు కొనియాడారు.సోమవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని యలమంచిలి మండలంలోని గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు.వైఎస్సార్‌సీపీ శ్రేణులు,అభిమానులు కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పురుషోత్తపురం గ్రామంలో వైస్ ఎంపీపీ రాజానశేషు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తలిలో వైఎస్సార్‌సీపీ నేత మర్రి రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగంపల్లి వేణు,రెడ్డి సూరి, వీసీపీ సత్తిబాబు,రాజాన శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఏటికొప్పాక మేజర్ పంచాయతీలో సంక్షేమ ప్రదాత వైఎస్సార్ జయంతి కార్యక్రమం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సేనాపతి రాము నిర్వహించారు. పార్టీ నాయకులు గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేనాపతి రాము, చింతలపాటి రాజాబాబు, కరణం రవి, వీసం శ్రీనివాసరావు, బంగారం బాబు,చెనంశెట్టి రాము,మైలారు శ్రీనివాసరావు,దిమిలి రమణ బాబు,నాగ అప్పారావు,పెదపూడి ఏసు,జామి వెంకట రమణ,బొగుడు గోవిందు,ఎడ్ల అప్పారావు,కొత్వాల శ్రీను,రవి చినరాజు,అంజూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : మహానేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త నడుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచారు. అలాగే కొరుప్రోలు, బంగారమ్మపాలెం, ఉప్పరాపల్లి, అడ్డురోడ్డు, పెట్టుగోళ్లపల్లి, ఫి.ధర్మవరం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, దూళి శ్రీనుబాబు, శానాపతి శ్రీరాములు, కొప్పిశెట్టి సత్యం పాలపర్తి పాపారావు, ఎంపీటీసీలు బైపా శ్రీనివాసరావు, శానాపతి రాము, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, కొరుప్రోలు, ఎస్.రాయవరం పీఏసీఎస్ చైర్మన్లు చేకూరి శ్రీరామచంద్రరాజు, అల్లాడ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు వియ్యపు వరహాలు, పేరిచర్ల శ్రీపతిరాజు, వెలగా శ్రీనివాసరావు, చింతలపాటి మణిరాజు, చోడిపల్లి గోవిందు, గుర్రం నానాజీ, మధువర్మ, బాలం సుబ్బారావు, అద్దేపల్లి బొజ్జన్న, కర్రి కోటి, కుంచాల అప్పారావు, కాసెపు అప్పన్న, ఉద్దండం సూర్యనారాయణ, భీమరాజు అప్పలకొండ, చోడిపల్లి కోదండ, నల్లపరాజు వెంకటరాజు, వైబోయిన సత్యనారాయణ, కర్రి శ్రీను, అక్కోజు ఆదిమూర్తి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హరిపాలెంలో స్థానిక సర్పంచ్ ఎం.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. తిమ్మరాజుపేటలో జగ్గారావు ఆధ్వర్యంలో, అచ్యుతాపురంలో దేశంశెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, కోన బుజ్జి, మల్లవరం, నరేంద్రపురంలో పార్టీ అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు ఆధ్వర్యంలో, పూడిమడకలో మాజీ ఉప సర్పంచ్ చోడపల్లి అప్పారావు ఆధ్వర్యంలో, సెజ్ కాలనీలో ఎంపీటీసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, మడుతూరులో మోటూరు సంజీవ్, శనివాడ జువ్వాలనాయుడు ఆధ్వర్యంలో, జగ్గన్నపేటలో డి.కృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భీముని నాగేశ్వరరావు, రావి నాగలక్ష్మి శోభన్‌బాబు, తోట వెంకటేష్, వడిశెల శ్రీనివాసరావు, వాసుపల్లి శ్రీను పాల్గొన్నారు.

మునగపాక : పేదల హృదయాల్లో మహానేత రాజన్న చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. రాజన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమం మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మునగపాక నందీశ్వర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి ప్రసాద్ నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, కాండ్రేగుల నూకరాజు, పార్టీ నేతలు ఇల్లా నాగేశ్వరరావు, దొడ్డి బాలాజీ, మద్దాల నాగప్పారావు, షేక్ ఇస్మాయిల్, కాండ్రేగుల వెంకటలక్ష్మి, నరాలశెట్టి సూర్యనారాయణ, దాసరి అప్పారావు, మద్దాల వీరునాయుడు, దొడ్డి వరాహసత్యనారాయణ, కాండ్రేగుల జగన్, ఆడారి కాశీబాబు, ద్వారం జానకీరామ్, మొల్లేటి నారాయణరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. వాడ్రాపల్లిలో పాలసంఘ అధ్యక్షుడు కొణతాల అప్పారావు చేతుల మీదుగా పేదలకు బియ్యం పంపిణీ చేశారు. చూచుకొండలో అంగన్‌వాడీ పిల్లలతో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాండ్రేగుల రామకృష్ణ ఆర్థిక సహకారంతో కంచాలు పంపిణీ చేశారు. సర్పంచ్ దొడ్డి సూరప్పారావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ పెంటకోట అప్పలనాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు హరేరామ పాల్గొన్నారు.



అచ్యుతాపురం : సెజ్‌కాలనీ దిబ్బపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేస్తున్న దేశంశెట్టి శంకర్‌రావు



వైఎస్సార్ జయంతి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు



నక్కపల్లి : పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో వీసం, ఎంపీపీ, జెడ్పీటీసీలు



నక్కపల్లి : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు



నక్కపల్లి : సారిపల్లిపాలెం వద్ద కేక్ కట్ చేస్తున్న సీరం తదితరులు



యలమంచిలి రూరల్ : పురుషోత్తపురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



యలమంచిలి రూరల్ : ఏటికొప్పాకలో మహానేత విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నాయకులు



యలమంచిలి : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సుకుమార వర్మ, ఎంపీపీ గోవిందు, పార్టీ శ్రేణులు



అచ్యుతాపురం : తిమ్మరాజుపేటలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బొడ్డేడ ప్రసాద్



పాయకరావుపేట : సత్యవరంలో వైఎస్సార్ జయంతి కేక్‌ను కట్ చేస్తున్న చిక్కాల రామారావు



మునగపాక : చూచుకొండలో పిల్లలకు కంచాలు అందజేస్తున్న దృశ్యం



మునగపాక : వాడ్రాపల్లిలో బియ్యం పంపిణీ చేస్తున్న పాలసంఘ అధ్యక్షుడు అప్పారావు

మస్తరు కోసం పాట్లు

ఎస్.రాయవరం : సైతారుపేట శివారు కాలలో ఉపాధి కూలీలకు పని ముగిసినా మస్తరు వేయకపోవడంతో రోడ్డు కూర్చొని మేట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనులు చేసేటప్పుడు కొంత మంది సభ్యులకు మస్తర్లు వేసేందుకు మేటులను నియమించారు. అయితే ఆ మేట్ శనివారం సమయం 10 గంటల దాటినా పని వద్దకు రాకపోవడంతో మస్తరు వేయలేదన్నారు. ఈ విషయమై ఏపీవో సత్యవతిని వివరణ కోరగా ఉపాధి పనులు నిర్వహించే సమయంలో మేట్ గా నియమించిన వ్యక్తి సకాలంలో పని వద్ద ఉండాలి, ముందుకు పని ప్రారంభించిన ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.



సైతారుపేట కాలనీ దగ్గరలో పని పూర్తి చేసుకుని మస్తరు కోసం ఎదురు చూస్తున్న మహిళలు

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

పాయకరావుపేట : కుమారపురం గ్రామంలో శ్రీరాంపురం పీహెచ్‌సీ సిబ్బంది డెంగ్యూ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఎల్ఈవో ఆర్‌జె బాలాజీసింగ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు వద్దు

మునగపాక : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు చేయడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాదం ఆవేదన వ్యక్తం చేశారు. మునగపాక పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో సోమవారం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా కలిగే అనర్థాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు ఉచిత విద్యుత్ సదుపాయం కోల్పోతారన్నారు. ఇప్పటికే పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



గ్రామ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వప్న

పాయకరావుపేట : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కె.స్వప్న గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పారిశుధ్యం, ఫాగింగ్, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, తాగునీటి సరఫరా, ఇంటి పన్నుల వసూలుపై దృష్టి సారించాలన్నారు.

బాలిక హత్య కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలి

యలమంచిలి రూరల్ : రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెంలో దారుణ హత్యకు గురైన బాలిక బద్ది దర్శిని హత్యకేసులో నిందితుడు బోడాబత్తుల సురేష్‌ను పట్టుకుని కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు. సోమ వారం యలమంచిలి దిమిలి రోడ్డు కూడలి వద్ద విద్యార్థినులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



దిమిలిరోడ్డు కూడలి వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

విద్యాబోధనలో నూతన ఒరవడి కావాలి

కోటవురట్ల : విద్యా బోధనలో నూతన ఒరవడి సృష్టించాలని డిప్యూటీ డీఈవో పి.అప్పారావు సూచించారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటకాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటశాలలో పాత్రలు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పాయకరావుపేట : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగ యూనియన్, అనకాపల్లి యూనిట్ సంఘం అధ్యక్షుడు పినపాత్రుని నాగభూషణం అన్నారు. సంఘం సమావేశం నామవరం పీఏసీఎస్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్ 36 ప్రకారం లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించాలని, సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 4 శాతం వడ్డీ రాయితీని వెంటనే విడుదల చేయాలని, సంఘం సభ్యులకు పంట రుణాలు మంజూరు చేయుటకు గాను డిక్లరేషన్ చేసుకునే సదుపాయం సంఘాలకు కల్పించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు పినపాత్రుని నాగభూషణం